154) బౌళి / రాగమాలిక

ప॥ ఏది వలసె నీవది సేయు యిందులోన నోజీవాత్మ ।
పాదగు మనలో నంతరాత్మమై పరగిన శ్రీహరిపనుపునను ॥

చ॥ మనవంటిజీవులే మహిలోన నొకకొన్ని ।
శునకములై కుక్కుటములై సూకరములైనవి ।
దినదినము గర్మపాశముల దిరిగెడిదుర్దశ లటు చూడు ।
సనకాదులై కొందరు జీవులు శౌరిదాసులై రటు చూడు ॥

చ॥ కన్నులుగాళ్ళు మనవలె దనువులు గైకొని కొందరునరులు ।
పన్నినతొత్తులు బంట్లై మనపనులు సేయుచున్నారు ।
యెన్నగ శ్రీహరి నెఱగక యిడుమలబొరలెడి దది చూడు ।
మున్నె హరిదాసులై నారదముఖ్యులు గెలిచిన దది చూడు ॥

చ॥ యింతగాలమును యీపుట్టుగులనె యిటువలె బొరలితి మిన్నాళ్ళు ।
యింతట శ్రీవేంకటేశుడు దలంచి యీజన్మంబున మము నేలె ।
వింతలబొరలిననరకూపముల వెనకటి దైన్యము లటు చూడు ।
సంతసమున ముందరిమోక్షము సర్వానందం బది చూడు ॥